తుర్కపల్లి తాసీల్దార్ దేశ్యాకు వినతి పత్రం అందిస్తున్న దళితులు

అక్రమ భూ రిజిస్ట్రేషన్లపై చర్యలు తీసుకోవాలి

● తాసీల్దార్‌కు దళితుల వినతి

తుర్కపల్లి, జనవరి 5 : మండలంలోని వీరారెడ్డిపల్లిలో దళితుల భూములను అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని దళితులు శుక్రవారం మండల కేంద్రంలో తాసీల్దార్ దేశ్యాకు వినతి పత్రం అందజేశారు. గ్రామంలోని సర్వే నంబర్ 332, 334, 343, 335, 21 లో 50 మంది దళితులకు చెందిన 20 ఎకరాల భూములను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నట్లు తెలిపారు. కావున అక్రమ రిజిస్ట్రేషన్‌ను నిలిపి వేసి తమ పేరు మీద చేయాలని కోరారు. కార్యక్రమంలో ఐలయ్య, నర్సయ్య, మల్లేశం, శ్రీను, స్వామి, రాజయ్య, కరుణాకర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

చెక్‌డ్యామ్‌లో విద్యుత్ మోటర్లు బిగించకుండా చూడాలి

● ఇన్‌చార్జి తాసీల్దార్‌కు రైతుల వినతి

ఇన్‌చార్జి తాసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

ఆత్మకూరు(ఎం), జనవరి 5 : మండలంలోని టి.రేపాక బిక్కేరు వాగు చెక్‌డ్యామ్‌లో విద్యుత్ మోటార్లు బిగించకుండా చూడాలని రైతులు శుక్రవారం ఇన్‌చార్జి తాసీల్దార్ పార్థసింహారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొంతమంది రైతులు చెక్‌డ్యామ్‌లో విద్యుత్ మోటార్లు బిగించడంతో నీళ్లు అడుగంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాపోయారు. వినతి పత్రం అందజేసిన వారిలో అంజిరెడ్డి, శ్రీశైలం, యాదయ్య, నర్సయ్య, రాములు, మల్లయ్య ఉన్నారు.

9న బీఆర్ఎస్ నియోజవర్గ విస్తృతస్థాయి సమావేశం

యాదగిరిగుట్ట, జనవరి 5 : ఈ నెల 9న మండలంలోని వంగపల్లి బీఆర్ఎస్ ఆలేరు నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ యువజన విభాగం నియోజకవర్గ కన్వీనర్ గడ్డమీది రవీందర్ గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ముఖ్యఅతిథులుగా మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి హాజరవుతారని పేర్కొన్నారు. మంగళవారం ఉదయం 10 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని, నియోజకవర్గంలోని 8 మండలాలకు చెందిన పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

FLAT FOR SALE

★HAYATHNAGAR: Walkable Distance, Vijayawada Highway, Beside Bus Stop, Sup. Luxurious 3 BHK Flats, Ready to move, 2 side 30' Rd. Ph: 9247326642 / 9849801477.
NT-314488

వధువు కావలెను

అమ్మాయి కావలెను. 1వ కోమట్ల అబ్బాయి 35Y. M.Sc., M.Ed. జూ॥, డిగ్రి కాలేజీ ప్రైవేట్ లెక్చరర్, 20 వేలు, ఆస్థి 30 లక్షలు, నల్లగొండ. 9121325068.
NLG-

PLOT FOR SALE

★చౌటుప్పల్ మండలంలోని చిన్నకొండూరు గ్రామంలో 340 Sq.yards, East Facing ప్లాట్ అమ్మబడును. గ్రామపంచాయతీ దృవీకరణ ఉంది. కావలసినవారు సంప్ర: సి.హెచ్. ఫణికుమార్ రెడ్డి, ఫోన్: 9573755622 / 9959055622.
NT-314396

పేరు మార్పు

నరేష్ తండ్రి A.C.నర్సింగ్ రావు, నివాసం. ఇంటి నంబర్:11-160/25 BJR నగర్, మల్కాజ్‌గిరి, K.V.రంగారెడ్డి, తెలంగాణ-500047 (7569658703) నాపేరును A.C.నరేందర్ స్వామిగా మార్చనైనది..
NLG-

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319407-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

దళారుల ప్రమేయం లేకుండా దరఖాస్తుల స్వీకరణ

● ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

గుండాల : మండల కేంద్రంలో దరఖాస్తును స్వీకరిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

గుండాల, జనవరి 5 : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీల దరఖాస్తులను దళారుల ప్రమేయం లేకుండా స్వీకరిస్తున్నామని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. శుక్రవారం గుండాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు సీతారాంపురం గ్రామంలో ప్రజా పాలన గ్రామ సభలో ఆయన పాల్గొని దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం మండల కేంద్రంలోని వాసవీ గార్డెన్స్‌లో 37 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ తాండ్ర అమరావతీశోభన్ బాబు, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు ఎండీ ఖలీల్, జడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి, మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్లు, తాసీల్దార్ జలకుమారి, ఎంపీడీఓ శ్రీనివాసులు, ఎంపీఓ జనార్దన్‌రెడ్డి, సర్పంచులు చిందం వరలక్ష్మీప్రకాశ్, మలిపెద్ది మాధవీమాధవరెడ్డి, ఎంపీటీసీ కుంచాల సుశీలాఅంజిరెడ్డి పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని జాల, కొత్తజాలలో అభయ హస్తం గ్రామ సభలు కొనసాగాయి. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి పద్మావతి, ఎంపీఓ దినకర్, తాసీల్దార్ దామోదర్, ఏఓ మాధవి, సర్పంచులు గుంటి మధుసూదన్‌రెడ్డి, ఠాకూర్ ధర్మేందర్‌సింగ్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

తుర్కపల్లి : మండలంలోని దత్తాయపల్లి ఇబ్రహీంపురం, ముల్కలపల్లి, జేతిరాంతండాలో శుక్రవారం ప్రజా పాలన గ్రామ సభలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి జినుకల శ్యామ్‌సుందర్, తాసీల్దార్ దేశ్యా, ఎంపీడీఓ ఉమాదేవి, సర్పంచులు మల్లప్ప, మహేందర్, ఎంపీటీసీలు కరుణాకర్, ప్రతిభారాజేశ్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : మండలంలోని రాయిపల్లి, సర్వేపల్లి, సింగారం, టిరేపాకలో గ్రామ సభలు నిర్వహించి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నిరంజన్‌వళి, ఇన్‌చార్జి తాసీల్దార్ పార్థసింహారెడ్డి, ఎంపీఓ పద్మావతి, ఆర్ఐ మల్లికార్జున్‌రావు, సర్పంచులు నగేశ్, యాదయ్య, ఎల్లయ్య, ప్రమీల, సుమతి పాల్గొన్నారు.

రాజాపేట : జాలలో దరఖాస్తును స్వీకరిస్తున్న అధికారులు

తుర్కపల్లి : దత్తాయపల్లిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి

● టీఎమార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కూరెళ్ల రమేశ్

సమావేశంలో మాట్లాడుతున్న టీఎమార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రమేశ్

యాదగిరిగుట్ట, జనవరి 5 : కేంద్ర ప్రభుత్వం కాలయాపన చేయకుండా ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని, ప్రధాని నరేంద్రమోదీ వర్గీకరణపై ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని టీఎమార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కూరెళ్ల రమేశ్ డిమాండ్ చేశారు. శుక్రవారం యాదగిరిగుట్ట పట్టణంలో కార్యనిర్వాహక అధ్యక్షుడు బైరపాక నాగరాజు, మాజీ మండలాధ్యక్షుడు గుర్రం మహేందర్ ఆధ్వర్యంలో మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వండ్లకొండ శ్రీకాంత్, గౌరవాధ్యక్షుడిగా మూడుగుల రాములు, ఉపాధ్యక్షులుగా దుబ్బాసి కుమార్, కొండమడుగు మహేశ్, ప్రధాన కార్యదర్శిగా మొగిలిపాక ప్రకాశ్, సహాయ కార్యదర్శులుగా నెమిలే వెంకటేశ్, గుర్రం మహేశ్, కార్యదర్శిగా నమిలే ఇసాక్, బొనగిరి స్వామి, సహాయ కార్యదర్శులుగా నమిలే బిట్టు, వండ్లకొండ నరేశ్, ప్రచార కార్యదర్శులుగా మొగిలిపాక నర్సింహులు, భగత్, గుండ్ల శ్రీను, ఇంజ గణేశ్, బొల్లారం స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అంశంపై చొరవ చూపాలని, అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేస్తూ కేంద్రానికి లేఖ పంపాలని కోరారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్న ఆరోగ్య సిబ్బంది

ఆత్మకూరు(ఎం), జనవరి 5 : సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సీహెచ్ఓ కరుణాకర్ అన్నారు. డ్రై డే సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో ఇంటింటికీ తిరిగి ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం మమత, ఆశ కార్యకర్త భాగ్యమ్మ, నీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు శ్రీశైలం పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) ఆర్ఐగా మల్లికార్జున్‌రావు

ఆత్మకూరు(ఎం), జనవరి 5 : మండల ఆర్ ఐగా మల్లికార్జున్‌రావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఆర్ఐగా విధులు నిర్వహించిన యాదగిరి బదిలీపై రాజాపేటకు వెళ్లగా కలెక్టరేట్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న మల్లికార్జున్‌రావు ఆత్మకూరు(ఎం) బదిలీపై వచ్చారు.

రోగులకు మందులు అందిస్తున్న వైద్య సిబ్బంది

తుక్కాపురంలో వైద్య శిబిరం

ఆత్మకూరు(ఎం), జనవరి 5 : మండలంలోని తుక్కాపురంలో శుక్రవారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజు పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న యువజన నాయకులు

క్యాలెండర్ ఆవిష్కరణ

రాజాపేట, జనవరి 5 : మండలంలోని జాలలో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య రూపొందించిన లక్ష్మీనరసింహస్వామి న్యూ ఇయర్ క్యాలెండర్‌ను శుక్రవారం యువజన నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో యువజన నాయకులు కొల్లూరి శ్రవణ్‌కుమార్, బర్మ మధు, దావులపూరం సురేశ్, బర్మ బాలరాజు, ప్రకాశ్, పసుపుల మహేశ్, స్వామి, కిష్టయ్య పాల్గొన్నారు.